రష్యా జానపద గాథ:

# [illegible] చిక్కుడు గింజ

కొంతకాలం క్రిందట, ఒకవూళ్లో ఒక కోడిపెట్టా, కోడిపుంజూ వుండేవి. ఒకరోజున కోడిపుంజు, తోటలోని మన్ను తవ్వుతుండగా ఒక చిక్కుడు గింజ బయటపడింది.

"ఈ చిక్కుడు గింజను నువ్వు తిను" అంది కోడిపెట్టతో.

"అహాఁ, అలాకాదు! దీన్ని నువ్వే తిను" అంది కోడిపెట్ట.

"అయితే సరే – " అంటూ ఆ చిక్కుడుగింజను ఒక్క గుటకతో మింగేసింది కోడిపుంజు. కాని, పాపం, ఆ గింజ తిన్నగా కడుపులోకిపోక గొంతుకు అడ్డంగా నిలిచిపోయింది.

"నదిదగ్గిరకి వెళ్లి తాగటానికి కాసినినీళ్లుయిమ్మని అడుగు" అంటూ కోడిపెట్టని బ్రతిమిలాడింది.

ఏం చేస్తుంది పాపం! కోడిపెట్టకు వెళ్ళక తప్పిందికాదు.

"ఓనదీ, మా కోడిపుంజు గొంతులో చిక్కుడు గింజ అడ్డంపడింది; కాసినినీళ్ళియ్యవూ తాగటానికి?" అని ప్రాధేయపూర్వకంగా అడిగింది.

అంటే నది సమాధానం చెప్పింది! "అలాగా? అయితే నువ్వు సరాసరి నిమ్మచెట్టుదగ్గిరకి వెళ్లి ఒక ఆకు అడిగి తీసుకురా, అప్పుడు నీకు నీళ్లిస్తాను."

[illegible]

వేరే గత్యంతరంలేక కోడిపెట్ట నిమ్మచెట్టుదగ్గిరకి పరుగెట్టింది.

"ఓ నిమ్మచెట్టూ! నాకో ఆకు యివ్వవూ! ఆ ఆకు తీసుకువెళ్లి నదికిస్తే, నది నాకు నీళ్లిస్తే, ఆనీళ్లు తీసుకువెళ్లి కోడిపుంజుకుయిస్తే, కోడిపుంజు ఆనీళ్లు తాగితే, చిక్కుడు గింజ గొంతులోంచి జారుతుంది." అంటూ జాలిగొలిపేటట్లు అడిగింది.

కాని, నిమ్మచెట్టు ఏమందంటే: "అయితే నువ్వు రైతుకూతురుదగ్గిరకి వెళ్ళి కొంచం దారం అడిగి తీసుకురా" అని అంది.

వెంటనే కోడిపెట్టకు మరో మార్గం కనుపించక నిమ్మచెట్టు చెప్పినట్లు రైతుకూతురుదగ్గిరకు పరుగెత్తింది.

"ఓ రైతుకూతురా. మా కోడిపుంజు గొంతులో చిక్కుడుగింజ అడ్డంపడింది. అందుకు నీళ్ళు కావాలి. నదిని అడిగితే నిమ్మ ఆకు తెమ్మంది. నిమ్మచెట్టు నడిగితే దారం తెమ్మంది కాస్త దారం యియ్యవూ?" అంది అనునయంగా!

అయితే రైతుకూతురు కోడిపెట్టను చూసి—"నువ్వు వెళ్ళి దువ్వెన్నలు చేసేవాణ్ణి అడిగి ఒక దువ్వెన తీసుకువస్తే, నీకు దారం యిస్తా" అని అంది.

వెంటనే కోడిపెట్ట దువ్వెన్నలు చేసేవాడిదగ్గిరకి పోయింది.

"అయ్యా, మా కోడిపుంజుకి గొంతులో చిక్కుడుగింజ అడ్డంపడింది. నీళ్ళకోసం నదికి వెళ్తే నిమ్మాకు తెమ్మంది. నిమ్మచెట్టు దారం కావాలంది. రైతుకూతురు దువ్వెన తీసుకురమ్మంది. దయవుంచి ఒక దువ్వెన యియ్యవూ?" అంటూ ప్రార్థించింది.

ఆ దువ్వెన్నలు చేసేవాడు కోడిపెట్టను చూసి—"అలాగా పాపం! అయితే నువ్వు వెళ్లి మాకు కొన్ని రొట్టెలు తెచ్చిపెట్టు. అప్పుడు నీకు దువ్వెన యిస్తాను"—అంది.

కోడి పెట్టకు ఏమీ తోచక రొట్టెలవాడి దగ్గిరకి పరుగెత్తింది.

"అయ్యా, మా కోడిపుంజుకి గొంతులో చిక్కుడుగింజ అడ్డుపడింది. త్రాగటానికి నీళ్ల కోసం

---

మొన్న దాంతో కూడా దానింటికి వెళ్లాను," అన్నాడు సూర్యం.

"ఐతే మరీ మంచిది. సూర్యాన్ని తీసుకుని దానింటికి వెళ్లు. వాడక్కడ వుండొచ్చు. లేకపోతే, ఎక్కడికి వెళ్లాడో నాకు కబురు చెయ్యి. వాణ్ణెలాగయినా, ఎక్కడున్నా ఇక్కడికి తీసుకురా," అంది అక్కయ్య.

"రా అన్నయ్యా నాతో, మన దాసీ దానింటికి వెళ్దాం," అని అన్నయ్య చెయ్యిపట్టుకుని వీధిలోకి తీసుకెళ్ళాడు సూర్యం.

(మిగతాకథ వచ్చేసంచికలో.)

నదికి వెడితే, నది నిమ్మాకు తెమ్మన్నది. నిమ్మచెట్టు దారం కావాలన్నది. రైతుకూతురు దువ్వెన తీసుకు రమ్మన్నది. దువ్వెన్నలు చేసేవాడు రొట్టెలుకావాలన్నాడు. దయవుంచి మీరు కొన్ని రొట్టెలు యిస్తే మా కోడిపుంజుకి నీళ్లు తీసుకువెళ్తాను" అని ప్రాధేయపడింది.

"పాపం అలాగా! నువ్వు ఒక పని చెయ్యి! వెంటనే కర్రల అడివికిపోయి కొన్నికర్రలు తీసుకురా. నీకు రొట్టెలు యిస్తాను" అన్నాడా రొట్టెలవాడు.


అలాగే ఆ కోడిపెట్ట కర్రల అడివికి పరుగెత్తింది.

"స్వామీ, కాసినికర్రలు మీరు నాకిస్తే అవి తీసికెళ్లి రొట్టెల, వాడికిచ్చి చేసిన రొట్టెలు తీసుకుని, ఆ రొట్టెలు దువ్వెన్నలు చేసేవాడికిచ్చి ఒక దువ్వెన తీసుకుంటాను. ఆ దువ్వెన రైతుకూతురు కిచ్చి ఒక నిమ్మ ఆకు తీసుకుంటాను. ఆ నిమ్మాకు తీసుకెళ్లి నదికిచ్చి కాసినినీళ్ళు తీసుకుంటాను. ఆ నీళ్లు తీసుకెళ్లి మా కోడిపుంజుకిస్తే, ఆ కోడిపుంజు వాటిని త్రాగుతుంది. వెంటనే దాని గొంతులో అడ్డం పడిన చిక్కుడుగింజ కడుపులోకి పోతుంది అంటూ మొరపెట్టుకుంది కోడిపెట్ట

ఆ కోడి పెట్ట దీనాలాపాలు విని పాపం ఆ అడివి ఆసామీ దయ తలచి దానికి కొన్ని కట్టెలిచ్చి పంపించాడు.

వెంటనే కోడిపెట్ట అపరిమితానందంతో గంతులేస్తూ పోయి ఆ కట్టెలు రొట్టెల వాడికిచ్చింది. రొట్టెలవాడు సంతోషించి దానికి కొన్ని రొట్టెలిచ్చాడు. ఆ రొట్టెల్ని తీసు

(56-వ పేజీ చూడండి)



తల్లీ, పిల్లా

ఫోటో: శ్రీపాద వెంకన్న, కడప.

# ముగ్గురు మగల కథ

రాయలు శాంతించి కథను చెప్పమని రామలింగని కాజ్ఞాపించి తాను సింహాసనాసీనుడాయెను. రామకృష్ణుడు మరల కంఠమును సవరించుకొని "అనగనగనగనగా నొక యూరిలో నొక చక్కని చుక్క కలదు. ఆమెకు ముగ్గురు మగలు. వారిలో సముద్రుడామెకు మొదటి భర్త. ఆమె పేరు గంగ. హాలాహలమును మ్రింగి యా వేడిని బాపుకొనుటకై గంగను శివుడు తన నెత్తిపై ధరించుటచే గంగకు శివుడు రెండవ భర్త. ఈమె మూడవ భర్త శంతన మహారాజు. ఈ మహారాజున కష్టవసువులు గంగ గర్భమున జనియించిరి. వారిలో యేడుగురు పుట్టిన వెంటనే మరల గంగానదిలో గలిసిరి. ఎనిమిదవవాడు గాంగేయుడు. గంగమ్మ తల్లికి కడసారి బిడ్డ ఇతడు భీషణమైన బ్రహ్మచర్య వ్రతమును బూనుటచే అతనికి భీష్ముడని పేరు వచ్చినది. ఈతడీ వ్రతమును తన తండ్రియగు శంతనునకు సత్యవతిని పెండ్లిచేయుటకై బూనెను. శంతనునకు సత్యవతివల్ల చిత్రాంగద విచిత్రవీర్యులు బుట్టిరి. వారికి అంబికాంబాలికలను కాశీరాజు కుమార్తెలను దీసుకువచ్చి భీష్ముడు పెండ్లి చేసెను. చిత్రాంగద విచిత్రవీర్యులు సంతానవంతులు గాకుండగనే పరలోకగతులయిరి. సత్యవతికి పరాశరునివలన గలిగిన వ్యాసునివలన అంబికాంబాలికలకు ధృతరాష్ట్ర పాండురాజు లుదయించిరి. వీరి చరిత్రమే మహాభారతము. ఈ భారత గాథకు కారకురాలు గంగమ్మతల్లి. ఈ గంగమ్మకే ముగ్గురు మగలు.

అని నేను కథా ప్రారంభమును జేసితిని" అని రామకృష్ణుడు ముగించెను. రాయలు రామకృష్ణుని సత్కరించి సభ చాలించెను ★

# కోడిపుంజు - చిక్కుడుగింజ

(50 వ పేజీ తరువాయి)

కుపోయి దువ్వెన్నలు చేసే వాడికిచ్చింది. వాడు దానికి ఒక దువ్వెన యిచ్చాడు. ఆ దువ్వెన పట్టుకొని రైతుకూతురు వద్దకు వెళ్లింది. ఆమె దానికి కొంచెం దారం యిచ్చింది ఆ దారాన్ని తీసుకుపోయి నిమ్మచెట్టుకిస్తే, అది ఒక నిమ్మాకును యిచ్చింది. ఆ ఆకును నదికిస్తే, నది దానికి నీళ్లు యిచ్చింది. ఆ నీళ్ళు తీసుకొని సంతోషంతో కోడిపుంజుకు యిచ్చింది. కోడిపుంజు వెంటనే ఆ నీటిని త్రాగింది ఇంకేముంది-గొంతులో అడ్డంపడ్డ చిక్కుడుగింజ వెంటనే కడుపులోకి జారిపోయింది.

కోడిపుంజు సంతోషంతో గంతులేస్తూ "కొక్కొరో కో" అని కూసింది. (అంగ్ల మాతృక) ★

# బారసాల

(27- పేజీ తరువాయి)

లేద"న్నాడు "వంటలు దివ్యంగావున్నాయి నలభీమపాకం" (త్రేనుస్తూ, బిగిసిన పంచలను కొస్త వదులు చేస్తూ అభినందించారు సుబ్బారావు స్నేహితులు.

భోజనాలయేసరికి రెండు గంటలయింది అనుకున్నట్టు బారసాల సవ్యంగా జరిగిందనే సంతృప్తితో వాలుకుర్చీలో మేను వాల్చాడు సుబ్బారావు. గదిలో కూతురు, అల్లుడు ఏవో గుసగుసలాడుకుంటున్నారు. అబ్బాయి ఎవరి పోలికో? అని చర్చిస్తున్నారట. నీ పోలికే అంటాడు అల్లుడు. కాదు మీ పోలికే అంటుంది కూతురు. చివరికి యిద్దరి పోలికలూ అబ్బాయిలో ఉన్నాయని సమాధాన పర్చుకున్నారు.

"మీ నాన్న డబ్బుకి చాలా ఇబ్బంది పడి వుంటారు" అన్నాడు అల్లుడు.

"చాలా అవస్థలు పడ్డారు. ఎక్కడో అప్పు చేసినట్టుంది" అంది కూతురు

"నిజమే మరి, జీతం తక్కువ, ఖర్చు లెక్కువ"

"చేసిన అప్పు ఎట్లా తీరుస్తారో? రెండు వందలకు పైగానే అయివుంటుంది"

"తీర్చవలసిన అప్పు కాదేమో?"

"ఈ త్రిపుణ్యానికి ఈ కాలంలో డబ్బు ఎవరిస్తారండీ?"

"ఎవరో సహాయం చేసివుంటారు"

"మా నాన్న చెయ్యిచాచి కానీ అయినా ఎవర్నీ అడగరు."

"పారితోషికం పేరుతో పార్టీ లెవరో యిచ్చారేమో?"

"మా నాన్న లంచాలు పుచ్చుకునే బాపతయితే, ఈపాటికి బంగారపు గోడలు పెట్టించేవారే"

"రైల్వేలో పని చేస్తూ లంచాలు పుచ్చుకోరంటే ఎవరయినా నవ్విపోతారు."

"అక్కడికి తాలూకాఫీసులో పని చేస్తున్న మీరు ముడిగట్టుకు కూర్చున్నట్టు"

"మేము లంచాలు పుచ్చుకోం అనాదిగా వస్తున్న ఆనవాయితే"

"డబ్బుకి చాలా ఇబ్బంది పడుతున్నారని నేను మీకు ఉత్తరం వ్రాశానే. మీరు కొంత సహాయం చేస్తే యింత అప్పు అయ్యేది కాదు"

అల్లుడు కాసేపు ఆలోచించి "సరళా, నీతో ఒక రహస్యం చెబుతాను. ఎవరితోనూ చెప్పబోక" అన్నాడు.

"ఏమిటండీ ఆ రహస్యం?"

"నీ ఉత్తరం చూసి, మీ నాన్నగారికి ఎట్లాగయినా కొంత ధనసహాయం చెయ్యాలనుకొన్నాను మనియార్డరు చేస్తే పనేమిగా మీ నాన్న అంగీకరించరు. మనియార్డరు వాపసు చేస్తారని నాకు తెలుసు ఏవిధంగా మీ నాన్నగారికి డబ్బు అందజెయ్యటమా అని కొంత తర్జన భర్జన చేశాక, చివరికి నా స్నేహితుడు వేణుకి - రెండువందలు మనియార్డరు చేశాను ఆ సొమ్ము యేదో విధంగా, మీ నాన్నకు తెలియకుండా అందచెయ్యమని వ్రాశాను వేణుకూడా బాగా ఆలోచించాడట వేణు తండ్రి వద్ద అప్పుకోసం వాళ్ల యింటికి వెళ్ళినప్పుడు మీ నాన్న చూడకుండా పర్సులో ఆ డబ్బు పెట్టి పర్సు ఇంటిముందు విసిరాడట. మామగారు ఆ పర్సు ఎంతో చాకచక్యంతో తీసి జేబులో పెట్టుకున్నారో వేణు కిటికీలోంచి కనిపెడుతూనే వున్నాడట."

అల్లుడు చెప్పిన రహస్యాన్ని తలుపువద్ద చెవి పెట్టివిన్న సుబ్బారావు తెల్లబోయాడు. అలుడిసొమ్ముతో తను బారసాల చేయ్యవలసి వచ్చినందుకు విచారించాడు.

బొగ్గు పొయ్యిమీద కాఫీకి నీళ్లు పెట్టి [illegible] జారిచేశాడు సుబ్బారావు. ★

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at The Andhra Patrika Press. 6 & 7, Thambu Chetty Street Madras-1 Editor S Sambhu Prasad.